క్లుప్తంగా

జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొననున్న ఆమంచి

ఇంకొల్లు (చినగంజాం): ఇంకొల్లు సచివాలయం-1 పరిధిలో జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ పాల్గొననున్నట్లు పార్టీ కార్యాలయ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం పర్చూరులోని పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. పర్చూరు, ఇంకొల్లు మండలాల ప్రజా ప్రతినిధులు, జేసీఎస్ కన్వీనర్‌లు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ వలంటీర్‌లు, అభిమానులు హాజరు కావాలని వారు కోరారు.

ఉత్తమ సేవలకు సన్మానం

సంతమాగులూరు (అద్దంకి): పాతమాగులూరు సచివాలయాన్ని మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపిన సచివాలయ సిబ్బంది, వలంటీర్ల సేవలను మెచ్చిన రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా సంగన లక్ష్మికుమారి, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ శేఖర్‌బాబు, సంక్షేమ సహాయకుడు ఖాశీం సైదా, ఆరోగ్య కార్యకర్త సానికొమ్ము సీతామహాలక్ష్మిని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలని ఆటో యాత్ర



ఆటో యాత్ర చేస్తున్న జయకుమార్

పర్చూరు (కారంచేడు): త్వరలో జరగబోవు రాష్ట్ర ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగనన్నే కావాలని వైఎస్సార్ సీపీ అభిమాని కావూరి జయకుమార్ ఆటో యాత్రను ప్రారంభించాడు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి చెందిన జయకుమార్ గురువారం నుంచి డిసెంబర్ 21వ తేదీ వరకు రాష్ట్రంలోని నలుమూలలా తిరుగుతూ జగనన్న రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనను వివరించనునట్లు తెలిపారు. గురువారం ఆయన పర్చూరులో బొమ్మలసెంటర్ వద్ద విలేకర్లతో మాట్లాడారు.

డెత్ డే వేడుకలకు రావాలని ఆహ్వాన పత్రికలు

చీరాల: ఎవరైనా పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం కామన్ కదా.. అయితే ఇందులో ప్రత్యేకత ఏముందిలే అనుకున్నాడేమో గాని అందుకు భిన్నంగా తన బర్త్‌డే రోజున డెత్‌డే జరుపుకోవడమే స్పెషాలిటీగా నిలిచాడు ఆ సీనియర్ డాక్టర్. ఒక యోగి మాదిరిగా తాను ఎప్పుడు మరణించేది కూడా ఆయనే డిసైడ్ చేశాడు. ఆ సంవత్సరాన్ని నిర్ణయించి అప్పటి నుంచి తన ప్రతి బర్త్‌డే రోజును డేత్‌డే వేడుకలు జరుపుకుంటున్నాడు. అదేదో ఆషామాషీగా కాదు. 11వ మరణ దిన వేడుకలు పేరుతో ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు ముద్రించాడు. చీరాల నియోజకవర్గంలోని వందల సంఖ్యలో తన అనుచరులు, అభిమానులు, స్నేహితులకు ఆహ్వానించాడు. రెండుసార్లు ఎమ్మెల్యేగానూ కొంతకాలం మంత్రి గాను పేదల వైద్యుడిగా పేరున్న మాజీమంత్రి పాలేటి రామారావు. రామారావు పుట్టింది 14 సెప్టెంబర్ 1959న తాను మరణించేది 2034గా ఆయన తన మరణాన్ని చిత్రగుప్తుడి చిట్టాగా నిర్ణయించారు. ఇంకా తాను బతికి ఉండేది 10 ఏళ్ల పాటు. ఇక పదేళ్లు పుట్టిన రోజున మరణ దిన వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించాడు. అందుకు ఆయన ప్రత్యేక నిర్వచనం కూడా చెప్పుకొచ్చారు.

నేడు అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

అద్దంకి రూరల్: అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం స్థానిక కౌన్సిల్ హాలులో శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎల్. ఎస్తేరమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులందరూ హాజరు కావాలని ఆమె కోరారు.

బీజేపీ మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా జిలాని

చినగంజాం: రాష్ట్ర బీజేపీ మైనార్టీ మోర్చ కార్యవర్గ సభ్యుడిగా చినగంజాంకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ జిలాని నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు రాష్ట్ర కార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వులు అందినట్లు జిలాని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యత అప్పగించినందుకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర మైనార్టీ మోర్చ అధ్యక్షుడు షేక్ బాజీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పురందేశ్వరికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం మేలు

చీరాల టౌన్: పోషక విలువలు కలిగిన పదార్థాలు పండించాలంటే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు బాగా ఉపయోగపడుతాయని ప్రకృతి వ్యవసాయ చీరాల డివిజన్ ఎంటీ భారతీ సూచించారు. మండలంలోని కావూరివారిపాలెం గ్రామ పంచాయతీలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేస్తున్న మల్లెపూల తోటలను ప్రకృతి వ్యవసాయ అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి చైర్మన్ రమణారెడ్డి, సిబ్బంది కవిత, శిరీష, స్వరూప, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో కార్పొరేట్ వైద్యం

- ఉత్సాహంగా జేఏఎస్ వైద్య శిబిరాలు
- పాల్గొన్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్



మందులు పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జి వెంకటేష్, డీఐవో వెంకటేశ్వర్లు



పెదఅంబడిపూడిలో రోగికి కిట్ అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



మేదరమెట్లలో మాట్లాడుతున్న ఎంపీడీవో సురేష్‌బాబు



చిన్నమల్లవరంలో రోగులకు పరీక్షిస్తున్న వైద్యులు

చీరాల టౌన్: పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని వాడరేవు గ్రామ పంచాయతీలోని సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 425 మందికి వైద్య సేవలు, రక్త పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ, ఈసీజీతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అద్భుతమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి గొప్ప పథకాన్ని అమలు చేయలేదన్నారు. రోగులు వైద్యుల సూచనలు పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఐవో వెంకటేశ్వర్లు, తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, ఎంపీడీవో నేతాజీ, ఆర్‌బీకే చైర్మన్ కె.రమణారెడ్డి, ఆర్ఐ శేఖర్, జేసీఎస్ కన్వీనర్ బుర్ల సాంబశివరావు, వైఎస్సార్ సీపీ నాయకులు అక్కల శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ రమణ, మచ్చా సువార్త, బ్రహ్మయ్య, రాజబాబు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం..

అద్దంకి/మేదరమెట్ల/బల్లికురవ/జే.పంగులూరు/అద్దంకి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య భాగ్యం కలుగనుందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం ఆయన మండలంలోని నాగులపాడు గ్రామ సచివాలయ పరిధిలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆరోగ్య సురక్షకార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని ప్రజలంతా ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, అధికారులు, పార్టీ నాయకులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను చైనత్య ప్రారంభించారు. కార్యక్రమంలో అద్దంకి మండల కన్వీనర్ గుజ్జుల జగన్ మోహన్‌రెడ్డి, అశెన ప్రభాకర్‌రెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

> బల్లికురవ మండలం అంబడిపూడి గ్రామంలో జేఏఎస్ క్యాంపును చైతన్య ప్రారంభించారు. 401 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలతో మందులు, కిట్లు పంపిణీ చేశారు. వీరిలో 14 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ వైద్యశాలలకు రిఫరల్ చేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, సర్పంచ్ యం. కుసుమ కుమారి, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, వైద్యాధికారులు రమీజ్ అహమ్మద్, భారతి, వినీల్, రాధకృష్ణ స్థానిక నేతలు ఈర్తినేని పెద్దన్న, చింతల శ్రీనివాసరావు, షేక్ శ్రీనువలి పాల్గొన్నారు.

> సంతమాగులూరు మండలం పాతమాగులూరు గ్రామ సచివాలయ పరిధిలో జేఏఎస్‌లో కృష్ణచైతన్య పాల్గొని రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతా రామారావు, గ్రామ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

> కొరిశపాడు మండలంలోని మేదరమెట్లలో జేఏసీలో 410 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో సురేష్‌బాబు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, డాక్టర్లు ఎస్‌వీ సుబ్బారావు, శశికళ, పృథ్వీ, రాజేష్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

> జే.పంగులూరు మండలం చిన్నమల్లవరం గ్రామంలో జేఏఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ రామాంజినేయులు, సర్పంచ్ చిలుకూరి వీరయ్య, కల్లవారి పాలెం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఆరికట్లవారిపాలెం సర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ, మండల పార్టీ అధ్యక్షుడు యర్రం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శివచెన్నయ్య పాల్గొన్నారు.

పర్చూరులో 415 మందికి వైద్య పరీక్షలు..

పర్చూరు (కారంచేడు)/చినగంజాం/మార్టూరు/యద్దనపూడి: మండల కేంద్రమైన పర్చూరు-2 గ్రామ సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరంలో 415 మందికి ఉచిత పరీక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా అందించామని ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్ అన్నారు. డాక్టర్ గౌతమ్, డాక్టర్ అనిత, డాక్టర్ చంద్రకుమార్, డాక్టర్ జిలానీ, డాక్టర్ నాగరాజులు వైద్య పరీక్షలు చేశారు. గ్రామ సర్పంచ్ మళ్లా అంజమ్మ క్యాంపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో చంద్రకాంత్, ఎంఈఓ వెంకటరామయ్య, కో ఆప్షన్ మెంబర్ షేక్ కాలేషా, ఓ ప్రసాద్ అద్దంకి నాంచారమ్మ గుడి మాజీ చైర్మన్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

> ఇంకొల్లు మండలంలోని భీమవరం సచివాలయం వద్ద జేఏఎస్‌లో 226 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ చెన్నుపాటి రాజ్యలక్ష్మి ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి రమేష్ బాబు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు డాక్టర్ రజనీ, సిద్ధార్థ, సాంబశివ,డాక్టర్ ఎమీమా, ఎస్ సుధాకర్‌లు వైద్యసేవలు అందించారు.

> పేద ప్రజలకు అండగా ఆధునిక వైద్యాన్ని తీసుకొచ్చిన ఘనత ప్రభుత్వానికే సాధ్యమైందని కారంచేడుమండల ప్రత్యేక అధికారి కేవీ రామారావు అన్నారు. కారంచేడు గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ జెస్సీరాణి, డాక్టర్ సురేష్‌బాబు, డాక్టర్ శాంతివైష్ణవీ, డాక్టర్ నితిన్ సాయి, డాక్టర్ సాయికృష్ణలు అన్ని రకముల వ్యాధులకు పరీక్షలు చేసి ఉచిత మందులతో కూడిన కవర్లకు రోగులకు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, ఇంకొల్లు ఐసీడీఎస్ సీడీపీఓ తిరుమలశెట్టి ఝాన్సీ, ఈఓపీఆర్డీ ఆర్ రమేష్ బాబు, డీటీ పీ సుశీల, ఏపీఓ ప్రదీప్, ఏపీఎం మధుసూదనరావు, పీహెచ్ఎన్ సువర్ణజ్యోతి, హెచ్‌వీ వీరమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నాగులపాడులో హాజరైన ప్రజలు



పర్చూరు మెడికల్ క్యాంపులో అధికారులు, వైద్య సిబ్బంది



కారంచేడులో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ జెస్సీరాణి



భీమవరంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత


- గడప గడపలో ఇన్‌చార్జి వెంకటేష్



మహిళకు సంక్షేమ క్యాలెండర్ అందిస్తున్న వెంకటేష్

వేటపాలెం: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని వెంకటేష్ దృష్టికి తీసుకు రాగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు తెలుకోవడానికే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ వేటపాలెం, చీరాల మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, ఆసాది అంకాల రెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, దంతం వెంకట సుబ్బారావు, కావూరి రమణారెడ్డి, జిలాల ప్రధాన కార్యదర్శి రొండా భరత్‌రెడ్డి, ఆవుల అశోక్, సాదు రాఘవ, పృథ్వీ చంద్రమోహన్, చెరుకూరి బల్నాయుడు, పిట్టు హనుమంత రెడ్డి, గుత్తి మలయ్య, సజ్జా చంద్రశేఖర్, లేళ్ల శ్రీధర్, దంతం హనుమంతరావు, కట్టా జార్జ్ శ్యామేలు, కంచి సాంబిరెడ్డి, పిన్నపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, బట్టా కోటేశ్వరరావు, అజిజుల్లా, మిరియాల రాఘవయ్య, యారాసు శ్యామ్, నంగు రామిరెడ్డి, మద్దులూరి సీతమహాలక్ష్మి, వేటగిరి సంజీవరావు, బుర్ల శివ, ఏపీఎం శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్



ఎంపికైన విద్యార్థులతో కరణం వెంకటేష్

చీరాల: చదువుతో పాటుగా క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. ఈనెల 10, 11 తేదీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయిలో నూతలపాడు జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీల్లో మండలంలోని వాడరేవు హైస్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారు. ఈసందర్భంగా ఆయన నువాడరేవు జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి అండర్ 14, అండర్ 17 బాల బాలికల విభాగాల్లో పతకాలు సాధించిన మైలపల్లి సోమేష్, చింతా శ్యామ్యూల్, ఆంద్రాజు మహేష్, పి.రత్న దీపిక, వై.సంజల, మేరీ కీర్తనలను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం పి.రాధా రాణి, పీఈటీలు ఎస్.రవీంద్రబాబు, పి.రామ్‌నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జేసీఎస్ కన్వీనర్‌కు ఆమంచి పరామర్శ



నాయకులతో మాట్లాడుతున్న ఆమంచి

కారంచేడు: కారంచేడు మండల జేసీఎస్ కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్ తండ్రి సుబ్బారావు ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన ఖర్మకు హజరైన వైఎస్సార్ సీపీ పరర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ గురువారం కారంచేడు వచ్చి సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీకాంత్‌ను ఆయన కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, మండల పార్టీ కన్వీనర్ దండా చౌదరిబాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్రపాటి అనీల్, పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరామప్రసాద్, కారుమూడి సుబ్బారెడ్డి, చల్లా సుబ్బారెడ్డి, కొడాలి ధర్మారావు, పులి గంగరాజు, తోకల కృష్ణమోహన్, అడపా సుధాకరరెడ్డి, మువ్వల రాంబాబు, సాంబయ్య, కొల్లా శ్రీహరి, ఎం రాఘవయ్య, కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్‌అహ్మద్, దగ్గుబాటి రామకృష్ణ నాయకులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్ గ్రామర్ పుస్తకాలు పంపిణీ

జే.పంగులూరు: మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల 6వ తరగతి విద్యార్థులకు గురువారం ఇంగ్లిషు గ్రామర్ పుస్తకాలు అందజేశారు. ఈ పుస్తకాలను గద్దె పుల్లారావు జ్ఞాపకార్థం ఎస్‌ఆర్‌ఐ పునాటి రవీంద్ర, సరోజిని దంపతులు టై ఫౌండేషన్ రావినూత ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. హెచ్ఎం వీరాంజినేయులు దాతకు కృతజ్ఞతలు తెలిపాడు.

మణిపూర్ బాధితులకు నిత్యావసరాలు

చీరాల: మణిపూర్ ఘటనలో గాయపడి నిర్వాసితులుగా మారిన మణిపూర్‌వాసులకు చీరాలకు చెందిన డాక్టర్ నోవాహు అజయ్‌కుమార్ అండగా నిలిచారు. గత రెండు రోజులుగా మణిపూర్‌లో నివాసం ఉండి డాక్టర్ నోవాహు ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దేవుని పరిచర్యతో పాటుగా మణిపూర్ బాధితులకు నిత్యావసర సరుకులు, వైద్య సేవలు, రగ్గులు, దుస్తులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి మనోధైర్యాన్ని కల్పించడంతో పాటు నిత్యావసరాలు, రగ్గులు అందించినట్లు డాక్టర్ నోవాహు తెలిపారు.

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు గ్రామంలో సీకేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం బంగారు కొండ, సైన్స్ ఉపాధ్యాయుడు కిషోర్‌బాబు ఆధ్వర్యంలో అందించారు. ఆశ్రమం నిర్వాహకుడు షరక్‌ను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, వృద్ధులు పాల్గొన్నారు.

గొర్రెపాడు, ముక్తేశ్వరంలో గుండె వైద్య శిబిరాలు రేపు

బల్లికురవ: మండలంలోని గొర్రెపాడు, ముక్తేశ్వరం గ్రామపంచాయతీ కార్యలయాల వద్ద శనివారం విజయవాడ హెల్ప్ వైద్యశాలచే ఉచిత గుండె వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్‌లు దానయ్య, యం లక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయాసం, గుండెదడ గుండెనొప్పి, బరువుగా ఉండటం, తల తిరగటం ఎక్కువ కాలంగా బీసీ, షుగురు ఉన్నన్నవారి ఈసీజీ, ఎకో పరీక్షలు చేసి అవసరమైన వారికి ప్రథమ చికిత్స చేయిస్తున్నామని సర్పంచ్‌లు వివరించారు. ఉదయం 9 గంటలకు గొర్రెపాడు, సాయంత్రం 3 గంటలకు ముక్తేశ్వరం గ్రామాల్లో జరిగే క్యాంపులకు హాజరు కావాలని కోరారు.

సమాజ హితం కోసమే ఆర్‌టీఐ



మాట్లాడుతున్న అధికారులు, వక్తలు

చీరాల టౌన్: సమాజంలో మంచిపనులకు, ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన సమాచారం కోసమే సమాచార హక్కు చట్టాన్ని వినిగిస్తే సత్ఫలితాలు లభిస్తాయని పలువురు వక్తలు అన్నారు. గురువారం సహచట్టం దినోత్సవాన్ని పురస్కరించుకుని చీరాల తహశీల్దార్ కార్యాలయం వద్ద సదస్సును నిర్వహించారు. వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌బాబు, ఆర్‌టీఐ ప్రచారకర్త దాసరి ఇమ్మానియేల్, విశ్రాంత ప్రిన్సిపాల్ గంగాధరరావు, ఎస్ సుబ్బరామయ్యలు మాట్లాడారు. కార్యక్రమంలో సుబ్బారావు, కృష్ణమూర్తి, ప్రసాద్, వసంతరావు, సుబ్బారావు, పూర్ణ తదితరులు ఉన్నారు.

నా దేశం-నా భూమి కలశ యాత్ర



మానవహారంలో పాల్గొన్న అధికారులు

కారంచేడు: నాభూమి-నాదేశం కార్యక్రమంలో భాగంగా ఆగస్టులో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి సేకరించిన మట్టి కలశాలతో మండల కేంద్రమైన కారంచేడులో యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయితీల నుంచి సేకరించిన మట్టిని ఈ నెల 27,28 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమానికి చేరే విదంగా పంపించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కేవీ రామారావు, ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, ఈఓపీఆర్డీ రమేష్‌బాబు, డాక్టర్ జెస్సీరాణి, డాక్టర్ శాంతివైష్ణవీ, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలను రక్షించాల్సిన బాధ్యత అందరిదీ..

చీరాల రూరల్: అమ్మాయిలు, అబ్బాయిలు రెండు కళ్లలాంటి వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని షాడోస్ వ్యవస్థాపకుడు డాక్టర్ డేవిడ్‌సన్ సాల్మన్ అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని షాడోస్ ఆధ్వర్యంలో సేవ్ గరల్స్ చైల్డ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సాల్మన్ సెంటర్‌లోని షాడోస్ కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డేవిడ్‌సన్ సాల్మన్ మాట్లాడారు. ఆడ పిల్లలను మగ పిల్లలతో సమానంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది భాగ్యలక్ష్మి, తులసి, కుసుమ, జహిదా, పాల్గొన్నారు.

ప్రతి గడప సంతోషంగా ఉంది..

- గడప గడపలో ఏపీ శాప్‌నెట్ చైర్మన్ చైతన్య



ప్రభుత్వ పథకాల బ్రోచర్ అందజేస్తున్న కృష్ణచైతన్య

బల్లికురవ: రాష్ట్ర సుస్థిరాభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గురువారం చెన్నుపల్లి గ్రామం ఎస్సీ, ముస్లింల కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. నాలుగున్నర సంవత్సరాల్లో సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని బ్రోచర్ల ద్వారా వివరించారు. గ్రామాల్లోని సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ప్రవేశపెట్టారని ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని చైతన్య అన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, స్థానిక నేతలు దివ్వా రామాంజనేయులు, షేక్ మీరావలి,తంగిరాల ఐయన్న, పాలపాటి పెద శేషయ్య, బీ ప్రసాద్, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి అందరి కృషి అవసరం



నగదు బహుమతి అందుకుంటున్న కండక్టర్ శ్రీనివాసరావు

చీరాల అర్బన్: ఆర్టీసీ అభివృద్ధికి అందరి కృషి అవసరమని, అప్పుడే ఆర్టీసీకి ఆదాయం సమకూరుతుందని డిపో మేనేజర్ జె.శ్యామల అన్నారు. గురువారం చీరాల ఆర్టీసీ డిపోలో ఒంగోలు రూట్‌లో అధికంగా ఆదాయం తెచ్చిన ఎంప్లాయీస్ యూనియన్ సీనియర్ నాయకుడు, కండక్టర్ పిర్ల శ్రీనివాసరావును డీఎం అభినందించి నగదు బహుమతిని ఆమె అందించారు. బస్సులో ప్రయాణికుల ఆక్యుపెన్సీ పెంచడం వలన ఆదాయం వస్తుందన్నారు. ఈసందర్భంగా ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పాఠశాలకు క్రీడా వస్తువుల బహూకరణ



పరికరాన్ని అందజేస్తున్న శ్రీరామచంద్రమూర్తి

అద్దంకి రూరల్: పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ తరుపున పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి గురువారం అద్దంకి కాకానిపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నపాఠశాలకు వాలీబాల్, ఖోఖో, లాంగ్ జంప్ క్రీడలకు అవసరమైన జింక్ పైపులను పాఠశాలకు అందజేశారు. పదోతరగతి విద్యార్థులకు వరల్డ్ అట్లాస్‌లను పంపిణీ చేశారు. విశ్రాంత పీఈటీ నర్రా గోపాల్ వాలీబాల్ బంతులను అందజేశారు. ఈసందర్భంగా ఎంఈవో 2 బీ. సుధాకరరావు శ్రీరామ చంద్రమూర్తిని అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, గురవయ్య, ఫిజికల్ డైరెక్టర్ సుదర్శన్‌రాజు, కె. సుబ్బారావు, సురేష్‌బాబు, వాసుబాబు శారద, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.